




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

బుధవారం 1 అక్టోబరు 2025

పేజీలు 8




## నేటి నుంచి గ్రానైట్ ఫ్యాక్టరీలు మూత

**అదనపు సేనరేజీ నిర్ణయంపై యజమానులు మండిపాటు**

**మైనింగ్ బిల్లులు కట్టవద్దని తీర్మానం**

**ముడి రాయి కొనుగోలు చేయవద్దని తీర్మానం**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: నూతన సినరేజీ విధానంపై గ్రానైట్ పరిశ్రమల యజమానులు భగ్గుమటుంటున్నారు. నూతన సినరేజీ వసూలు ను నిరశిస్తూ బుధవారం నుంచి మొత్తం పరిశ్రమలు మూతవేయాలని నిర్ణయించారు. ఈనిర్ణయం ప్రకారం ఒక్క చీమకుర్తిలోనే దాదాపు 600 కంపెనీలు మూతపడుతున్నాయి. ఈనేపథ్యంలో గ్రానైట్ పరిశ్రమల యజమానులు మంగళవారం రామతీర్థంలోని విటిసి సెంటర్‌లో సమావేశం అయ్యారు. చీమకుర్తి, ఆర్‌ఎల్ పురం, బూదవాడ, ఏలూరు రోడ్డులోని గ్రానైట్ పాలిషింగ్ యూనియన్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. నూతన సినరేజీ




విధానంపై చర్చించారు. నూతన విధానం తమపై మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉందని పలువురు యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రానైట్ యూనిట్లపై సీనరేజీ పెంపుతో పాటు వసూలును ఏ ఎమ్ ఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించటం పై యూనిట్ల యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుండి గ్రానైట్ పరిశ్రమలపై సీనరీజ్ వసూలు రాష్ట్ర ప్రభుత్వం ఏఎంఆర్ సంస్థకు అప్పగిస్తూ ఉత్తర్వులు

మిగతా 6లో





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ల ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.





4 లో...

## శ్రీ కనకదుర్గాదేవిగా అభయమిచ్చిన అమ్మ

మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల విశేష పూజలు

సారె సమర్పించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు



## కొరవడిన పర్యవేక్షణ!!

- నగరంలో డ్రైనేజీ శుభ్రతపై తగ్గిన అధికారుల పరిశీలన
- అరకొరగానే మధ్యాహ్నం కాలువల శుభ్రత అమలు
- శాఖల మధ్య సమన్వయ లోపం
- ఆక్రమణలకు గురవతున్న కాలువలు
- దోమల ఉధృతితో ప్రజలకు తిప్పలు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో మురుగు కాల్వల నిర్వహణపై కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ప్రతిరోజు కార్మికులతో మురుగు కాల్వలు శుభ్రం చేయించాలనే ప్రాథమిక సూత్రం మొక్కుబడిగా అమలవుతోంది. పర్యావసానంగా ఒంగోలు నగరంలో దోమల ఉధృతి పెరిగింది. వందల సంఖ్యలో పారిశుధ్య కార్మికులు, పదుల సంఖ్యలో పారిశుధ్య పర్యవేక్షకులు ఉన్నా ప్రణాళిక లోపం కారణంగా డ్రైనేజీ శుభ్రత అనేది నగరంలో పాలకులు ఆశించిన స్థాయిలో జరగడం లేదనే విమర్శలున్నాయి.

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

ఒంగోలు నగరంలో

మిగతా 6లో

## అంతరాయం లేకుండా వైద్యసేవలు

**24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు: కలెక్టర్ పి.రాజాబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు పీజీ ఇన్ సర్వీస్ కోటా వ్యవహారంలో ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోనీ 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన వైద్యులను జీజీహెచ్ నుంచి కమ్యూనిటీ వైద్యశాలల నుండి వైద్యులను కేటాయిస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ఈప్రక్రియ పర్యవేక్షణకు 24 గంటలు పనిచేసేలా ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో కంట్రోలు రూమ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు 1077, 08592-281400 ఫోన్ నెంబర్స్‌ను కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు

మిగతా 6లో



## వరద బాధితులను ఆదుకునేందుకు కూటమి సిద్ధం

పల్లిపాలెంలో పర్యటించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

8 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆర్థిక ఇబ్బందులతో ప్రాణాలు పోగొట్టుకోకూడదని దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిధి చెక్కులను త్వరితగతిన మంజూరు చేయించి పేదల పాలిట దైవంగా మారారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోఅనారోగ్యంతో బాధపడుతున్న 42 మంది లబ్దిదారులకు మంజూరైన 98 లక్షల 52 వేల 173 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం అప్పుల పాలు కాకుండా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సకాలంలో





సీఎంఆర్ఎఫ్ చెక్కులు, అత్యవసర వైద్యం నిమిత్తం ఎల్వోసీలు అందజేస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది అన్నారు. ఈ 15 నెలల సుపరిపాలనలో ఒక్క రేపల్లె నియోజకవర్గంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు రూ.15.6 కోట్ల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎల్వోసీ పత్రాలను అందించిన ఘనత సంక్షేమ సారథి సీఎం చంద్రబాబు కే సాధ్యమైందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్య పెన్నిధిగా మారిందని అనడంలో సందేహం లేదన్నారు. ఇది ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునే మానవీయ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలను సంరక్షించే మంచి ప్రభుత్వం అని సగర్వంగా తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 9వ రోజుకు చేరిన బాబా ఆరాధనోత్సవాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నందు 107 వ ఆరాధనోత్సవంలో భాగంగా తొమ్మిదవ రోజైన మంగళవారం శ్రీ బాబా వారికి పుష్పములతో అభిషేకం నిర్వహించడం జరిగింది.బాబా వారికి అభిషేకం ను ఆకుల వెంకటేశ్వర రావుచ ఝాన్సీ వాణి,కొలుసు వెంకట శివాజీ..భూలక్ష్మి,చందలూరి రామకోటేశ్వరరావు, శేష పద్మావతి, చీమకుర్తి అరుణ్ కుమార్..రమ్య జ్యోతి దంపతులు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీ సత్య సాయి భజన మండలి(భట్టిప్రోలు)ఆర్గనైజర్ మానేపల్లి సుబ్బారావు మరియు వారి భజన మండలి సభ్యులచే భజన కాలక్షేపం నిర్వహించారు. కార్యక్రమాలను దేవస్థాన అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మెంటా సాంబశివరావు, కోశాధికారి బూరెల కిరణ్ కుమార్, పాపారావు,జవ్వాది వెంకటేశ్వరరావు, కొన్నిపాటి వెంకటేశ్వరరావు, పంచుమర్తి వెంకట పద్మావతి, కవుతరపు శశికళ,ఉల్లగుంట కోటేశ్వరి, శివ పార్వతి,గౌరీ,ఆత్మూరి సత్య వెంకట సుబ్బారావు,మరియు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్య భద్రతే లక్ష్యం

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్య భద్రత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్ర మాన్ని ప్రవేశపెట్టిందని ఆయుష్ వైద్యాధికారులు సాజిత,శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తొట్టెంపూడి అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ శకుంతల ఆదేశాల మేరకు అంగన్వాడీ కార్యకర్తలు పోషక మాసోత్సవాలు, వైద్య శిబిరాలను నిర్వహించారు.ఈ సమావేశంలో వైద్యాధికారులు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆ కుటుంబం మాత్రమే కాదు సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వైద్య శిబిరంలో మహిళలకు రక్తపోటు, మధు మేహం,నోటి క్యాన్సర్, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌కు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులకు పౌష్టిక పదార్థాలను వైద్యాధికారులు,అంగన్వాడీ కార్యకర్తలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్.వి.రాజకుమారి, ఏఎన్ఎం పద్మ సైలుషా,ఎం ఎల్ హెచ్ పి శిరీష రాణి,అంగన్వాడి కార్యకర్తలు రజనీకుమారి,దయమ్మ ,ఆశా కార్యకర్త విజయ కుమారి,గర్భవతులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకారంలో వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు తొమ్మిదవ రోజు శ్రీ దుర్గా దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## దుర్గమ్మగా బగలాముఖి అమ్మవారి దర్శనం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి గాంచిన చందోలు శ్రీ బగలాముఖి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్ర మహెూత్సవములు భాగంగా 9వ రోజు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి శ్రీ దుర్గా మాతగా అలంకరణ జరిపి వచ్చిన భక్తులందరి చేత కుంకుమార్చనలు జరిపించి శ్రీ విజయ దుర్గ హెూమము, చండీ హెూమములు జరిపిం చారు. అనేకమంది నూతన వాహనములను అమ్మవారి సన్నిధికి తీసుకువచ్చి వాహన పూజలు జరిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి.నరసింహామూర్తి తెలిపారు.

## దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలి: ఎమ్మెల్యే





చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం మోదుకూరు,వేమూరు మండలం పోతుమర్రు గ్రామాలలో చతుర్థ(4వ)శరన్నవరాత్రోత్సవ దసరా ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి వర్యులు,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలు సమాజంలో శాంతి, ఐకమత్యం,సద్వివమర్శలకు నాంది పలికే పండుగ అని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో ఉత్సవాలు ప్రజల అద్భుతమైన భక్తి,విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు,పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో విఫలం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశానికి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కర్ర దేవ సహాయం అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి అయినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలో విఫలం అయిందని అధికారంలోకి రాకముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగులకు ఉన్న ఆర్థిక, సర్వీసు సమస్యలు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు పట్టించుకోకపోవడం దారుణం అని తెలియజేశారు.11 వ పి.ఆర్.సి టైం ముగిసి రెండు సంవత్సరాలు పూర్తి అయిన కనీసం వేతన సవరణ కమిటీ వేయడానికి కూడా ప్రభుత్వం సుముఖంగా లేకపోవడం శోచనీయం. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరి మాధవరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 డిఎలను విడుదల చేయాలని, 11 వ పి.ఆర్.సి, సిపియస్ వారికి 90శాతం చెల్లించాల్సిన డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని బిటిఎ పక్షాన డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీ జరిగే రాష్ట్ర ఫ్యాప్టో ధర్నా విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పల్లె తిరుపతి స్వామి, కొండమోరి కొండల రాయుడు, బొంత కళ్యాణ్, అల్లరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## దుర్గాదేవి అవతారంలో శ్రీ వాసవిమాత



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులలో భాగంగా 9వ రోజు దుర్గాదేవి అలంకారంలో వాసవి మాత దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి సౌందర్యలహరి పారాయణం 9 శ్రీ చక్రాలకు 24 మంది మహిళలచే సామూహిక కుంకు మార్చన భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. రాత్రి 7 గంటలకు విరూపాక్ష యువజన సంఘం వారి ఆధ్వర్యంలో జబర్దస్త్ అప్పారావు వినోద్ గార్లచే కామెడీ ఎంటర్టైన్మెంట్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రతి ముత్తు కుమరన్, ఉపాధ్యక్షులు పొన్నూరు రమేష్ కుమార్, కోడూరి రామలింగేశ్వరరావు, కార్యదర్శి శీరాం గోవర్ధన్ రావు, సహ కార్యదర్శులు ప్రతి కృష్ణమూర్తి, పాదర్తి కృష్ణమూర్తి, కోశాధికారి ఆకుల ప్రసాదరావు, వాసవి మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు కోడూరి ఇంద్రావతి అధ్యక్షురాలు చుండూరు గాయత్రి సహదేషురాలు పత్తి పేరంటాలు అమ్మడు ఉపాధ్యక్షురాలు పొన్నూరు విజయలక్ష్మి ఆకుల శ్రీదేవి, కార్యదర్శి అమర సునీత, విరూపాక్ష యువజన సంఘం అధ్యక్షుడు ప్రతి పార్థసారథి, ఉపాధ్యక్షులు పేర్ల వెంకట సుమన్, శ్రీరామ్ పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలలో మెమరీ కార్డులు బిగింపు

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తిలో మ్యాట్రిక్స్ సిసి టీవి ఆధ్వర్యంలో 50 సీసీ కెమెరాలలో పాత మెమోరీ కార్డుల స్థానంలో కొత్త మెమరీ కార్డులను బిగించడం, ఆన్‌లైన్ సర్వీస్ ను సరిచేశారు. చీమకుర్తిసి.పట్టణంలో 37 సి సి కెమెరాలు, మండలంలో 13 సి.సి.కెమెరాలలో మెమోరీ కార్డులు బిగించినట్లు మాట్రిక్స్ సి సి టీవీ టెక్నీషియన్స్ ప్రదీప్, సతీష్, సాయి, మనోజ్ తెలిపారు.

## చీమకుర్తిలో ఎన్నికల సమరానికి సిద్ధం

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మున్సిపాలిటీ గ్రేడ్ పెంచి 20వార్డులను 27కి పెంచడం జరిగింది. రాబోయే ఎన్నికలలోపోటి చెయ్యాలని భావిస్తున్న వారికి వరప్రసాదంగా మారింది..ఇందువల్ల వార్డులలో ఓటర్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. అందువల్ల అభ్యర్థి ఖర్చు కూడా తగ్గుతుంది. ఇంకా వార్డులు పెరగడం వల్ల పార్టీల వారికీ ఎక్కువ మంది కార్యకర్తలకు సీట్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. వార్డులపెంపు వల్ల ఇప్పటికే పార్టీ లలో సందడి మొదలైంది. ఇక రిజర్వేన్లు మొదలైతే ఇంకా సందడి పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా అధికార పార్టీలో నాయకులు,కార్యకర్తలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా చీమకుర్తి మున్సి.పాలిటి నిధులు పుష్కలంగా ఉన్నది కాబట్టి అధికార పార్టీలో పోటీ పెరిగే అవకాశం ఉందిప్రజా ప్రతినిధి ఎవరి కి అవకాశం ఇస్తారో వేచి చూడాలి.




## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టు కంభం రోడ్డు నందు మంగళవారం వాహనాలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ ధారణ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి రోడ్డు డబల్ రోడ్డు చేస్తున్నందువల్ల డ్రైవర్లు గమనించి వాహనాలు నడపాలని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిని పరిశీలించి ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీగిరిలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- నేత్ర పర్వంగా హనుమంతు వాహనసేవ
- శ్రీ వేంకటేశ్వరస్వామి వైభవంపై ఉపన్యాసంతో భక్తులను అలరించిన మొవ్వ వృషాద్రిపతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి తోమాల సేవ, తులసి దళాలతో సహస్రనామార్చన నిర్వహించారు. శ్రీవారికి హనుమంత వాహన సేవ నేత్ర పర్వంగా జరిగింది. హనుమంత వాహనం పై ఉభయ దేవేరులతో పాటు కొలువు తీరిన శ్రీ వారిని భక్తులు తనివితీరా దర్శించి పులకిత గాత్రులయ్యారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు సాహితీ వాచస్పతి..ఉపన్యాస చతురానన విశ్రాంత తెలుగు అధ్యాపకులు బహుముఖ ప్రజ్ఞాశాలి మొవ్వ వృషాద్రిపతి ( రేపల్లె ) శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైభవంతోపాటు శరన్నవరాత్రులలో జగన్మాత ఆరాధన వల్ల కలిగే సత్ఫలితాల గురించి భక్తులకు చక్కగా వివరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్ తదితరులు పాల్గొని మొవ్వ వృషాద్రిపతిని ఘనంగా సత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం 7 గంటలకు శ్రీవారికి ఊంజల్ సేవ, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్‌చే గాత్ర కచేరి జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రతినిధులు కోరారు.

## దుర్గాదేవిగా భక్తులకు దర్శనం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివనగర్ కాలనీలోని దత్త పీఠంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం నవరాత్రి ఉత్సవాల 9వ రోజు కావడంతో భక్తులకు దుర్గా దేవిగా శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి, ఉదయం అన్నవరపు వెంకటేశ్వర్లు, అన్నపూర్ణా దంపతుల చేత పుష్పార్చన జరగగా, సాయంత్రం ఈదర సాయి, లక్ష్మీ దంపతులు శ్రీచక్ర కుంకుమార్చన, నవదుర్గల పూజ, లక్ష్మీ గణపతి హెూమం, రుద్రహెూమం నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



## పేకాట శిబిరంపై పోలీసులు దాడులు

**9 మంది పేకటరాయిళ్లు అరెస్ట్, 62,500 నగదు స్వాధీనం**

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఈగలపాడు గ్రామ వ్యవసాయ పొలాల్లో పేకాట ఆడుతున్న శిబిరంపై ఎస్సై వేమన ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. కోత ముక్క ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 62,500 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. బుధవారం కోర్టుకు హాజరు పరసనున్నట్లు ఎస్సై తెలిపారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్‌ల పంపిణీలో పాల్గొనాలి - గొట్టిపాటి లక్ష్మి




దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో బుధవారం జరిగే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొనను న్నారు. గంగదేవిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొననున్నారు. నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులకు, మహిళలకు, క్లస్టర్ల, యూనిట్, బూత్ ఇంచార్జిలు కూటమి శ్రేణులు పాల్గొనాలని దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని 62 మందికి సీఎం సహాయ నిధి క్రింద మంజూరైన 41,32,368 రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం అమరావతి గ్రౌండ్‌లో లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా నష్టపోయిన పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఒక వరం లాంటిదని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదవారిని అన్ని విధాల ఆదుకొనేందుకు చంద్రబాబు ప్రభుత్వం చిత్త శు ద్ధితో పనిచేస్తున్న దని అన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, సీ.ఎస్.పురం, పామూరు మండల టీడీపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, బొల్లా నరసింహారావు, పామూరు పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.



## డిజిటల్ బుక్ ఆవిష్కరించిన ఊట్ల

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: స్థానిక సంతమాగులూరు మండల వైసీపీ పార్టీ ఆఫీసులో డిజిటల్ బుక్ ను మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు ఆవిష్కరించారు పార్టీ సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ ను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు తప్పు చేసిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఊట్ల నాగేశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు చింతల పేరయ్య హెూటల్ బుజ్జి రాణి రాజ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కనకదుర్గదేవిగా వాసవి అమ్మ





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం నాటికి 9వ రోజుకు చేరాయి.స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీ కనకదుర్గ దేవిగా,శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ సిద్ధి ధాత్రి దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అమ్మవారి పూజలో తమ్మన రమేష్ బాబు, మాధవి,కోట తాండవ కృష్ణ..లక్ష్మీ వెంకట నలిని,ఆలపాటి సురేంద్ర, ఉషారాణి, మద్దుల రామకృష్ణ కుమార్తెలు చరణ్మయి,వైనవలక్ష్మి,తమ్మన రాధాకృష్ణ, సుధారాణి,నాలం మోహన్ బాబు..దీప్తి కూరపాటి సాయి తేజ, శ్రావ్య,బచ్చు గోపాలకృష్ణయ్య, రామ సీత,నడిపల్లి తేజో కృష్ణ చైతన్య, తేజస్విని,గొడవర్తి శేషగిరిరావు.. నాగలక్ష్మి,చుండూరు ఉమామహేశ్వరరావు, వెంకటలక్ష్మి,ఆలపాటి భాను ప్రసాద్..మాధవి దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. రాత్రి గం 7లకు దేవి శరన్నవరాత్రులు సందర్భంగా శ్రీ వాసవి అమ్మవారి ఉత్సవ మూర్తికి నవరసఫల సహిత పంచామృతాలతో ఆలపాటి ఉపేంద్ర సునీత దంపతులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వాగ్దేవి బృందగాన సమితి గుంటూరు వారిచే ఆర్గనైజర్లు బి శ్యామల కే ఉషారాణిల ఆధ్వర్యంలో భక్తి సంగీతం పాటకచేరి జరిగింది.బతుకమ్మ పూజలను మాటూరి వెంకట నాగ స్వరూప రాణి,మాటూరు గృహలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.లక్కీ డీప్ ఫ్రైజేను వీనస్ హెర్బల్ బ్యూటీ పార్లర్ ప్రోప్రైటర్ నాలం అరుణ,తూనుగుంట్ల నాగ సుధారాణి రమేష్ లు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వర రావు మరియు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## రెండు ఇసుక టిప్పర్లు పట్టివేత



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమంగా టిప్పర్ ద్వారా తరలిస్తుండగా సతుకుపాడు పరిధిలో రెండు ఇసుక టిప్పర్ పట్టివేసినట్టు ఎస్సై బి.మహేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాలని భారీ మంత్రాలైన త్రిప్పలను వినియోగించరాదని ఎస్ఐ హెచ్చరించారు. చట్టాన్ని వ్యతిరేకంగా వ్యతిరేకిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# రాష్ట్ర కనీసవేతనాల సలహామండలి సభ్యులుగా డాక్టర్ వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులుగా మండల టిడిపి మాజీ అధ్యక్షుడు, మండల పరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంకటే శ్వర్లు(వెంగయ్య)ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణగల కార్యకర్తగా పనిచేస్తూ మండలంలో టిడిపి అభివృద్ధికి కష్టపడి పనిచేసిన వెంగయ్య గత ఆరుసంవత్సరాలుగా మండలంలో టిడిపిని అత్యంత బలమైనశక్తిగా అభివృద్ధి చేసి నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుని గత ఎన్నికల్లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి విజయంలో కీలకపాత్ర పోషించి మండలంలో భారీమెజారిటీ సాధించడంలో వెంగయ్య కృషిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు గుర్తించి రాష్ట్రకనీ సవేతనాల సలహా మండలి సభ్య లుగా నియమించడం పట్ల డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య టిడిపి అధిష్ఠానం పెద్దలకు కూటమి నాయకులకు జిల్లాటీడీపీ నాయకులకు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి నియోజకవర్గ మండల టిడిపి కూటమి శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య)ను రాష్ట్రప్రభుత్వం గుర్తించి కనీసవేతనాల సలహామండలి సభ్యులుగా నియమించడంపట్ల మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, పి.రవికుమార్, చెరుకుపల్లె వెంకటరెడ్డి, కామనబోయిన వెంకటస్వామి, కె.వెంకటకొండయ్య, పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అభినందనలు తెలిపారు.

## నేడే ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 1వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ పథకం 17వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక జరుగుతుందని ఎంపీడీవో ధనలక్ష్మి తెలిపారు. ఉపాధి హామీలో 2024-25 సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులపై చర్చ, రిపోర్ట్‌లను చదివి వినిపించటం జరుగుతుందన్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి కూలీలు పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

# జీఎస్టీ తగ్గింపు ధరలను అమలు చేయాలి: ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టి తగ్గింపు ధరలకే నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్స్, మరియు మోటార్ వస్తువులను ప్రజలకు అందించాలని వ్యాపార సంస్థల యాజమాన్యాలకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని రిలయన్స్ స్మార్ట్ బజార్‌ను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆకస్మికంగా వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీజీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణల అమలు పై ఆరా తీశారు. అనంతరం జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులు పొందిన ప్రయోజనం




వాస్తవ అనుభూతిని తెలుసుకున్నారు. నిత్య అవసర వస్తువులు పాలు, పెరుగు, పప్పు దినుసులు, నూనె, సబ్బులు, టూత్ పేస్ట్ కొనుగోలు చేసిన వినియోగదారులను కలువగా 10శాతం నుండి 20శాతం మధ్య ధరలు తగ్గినట్లు వినియోగదారులు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ జీ కి వినియోగదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జీఎస్టీ 2.0 విధానం వలన వ్యాపారస్తులకు తమ వ్యాపారం లాభసాటిగా ఉంటుందని, అదే విధంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థికభారం తగ్గుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అన్నీ విధాలుగా మేలు చేస్తున్నారని, గత వైసీపీ పాలనలో ట్రూ అప్ ఛార్జిలతో ప్రజలపై భారం మోపితే, కూటమి పాలనలో ట్రూ డౌన్ ద్వారా విద్యుత్ ఛార్జిలను తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలఈశ్వరయ్య పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.




## అమ్మవారిని దర్శించుకున్న వీఐపీలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: నవరాత్రుల సందర్భంగా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వర రావు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ముప్పలనేని శ్రీనివాస రావు, గుంటూరు తెనాలి రెండవ అదనపు మ్యాజిస్ట్రేట్ శ్రీ పి రాజశేఖర్, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ సిహెచ్ విజయలక్ష్మి, చందోలు పంచాయతీ కార్యదర్శి బండ్లమూడి సుజాత అమ్మవారిని దర్శించుకు న్నారని ఆలయ కార్య నిర్వహణాధికారి జి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.




## ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిసిన ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజును సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఒకటవ వార్డు 300 కాలనీలోని దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అమ్మవారిని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నిర్వహణ ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.





## శ్రీ కనకదుర్గాదేవిగా అభయమిచ్చిన అమ్మ

### మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల విశేష పూజలు

### సారె సమర్పించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవీ నవరాత్రులు సందర్భంగా అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు తొమ్మిదో రోజు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారు శ్రీ కనక దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవిని, పార్వతిదేవి అమ్మవారిని శిద్దా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. వన దుర్గాదేవి విశేష అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులను కరుణించారు. క్షేత్రంలో కొలువైవున్న వాసవి అమ్మవారికి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో విశేషంగా అలంకరణలు చేశారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం మహిషాసురమర్ధని అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తారని, అదేరోజు రాత్రి షోడశ హారతులు అందిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదం శెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ.అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దుర్గాదేవి అలంకరణలో త్రిముఖదుర్గాదేవి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యా టక శైవక్షేత్రమైన భైరవకోనలో తొమ్మిదవ రోజు మంగళవారం త్రిముఖ దుర్గాదేవిని దుర్గాదేవిగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వర స్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీ కృష్ణారెడ్డి, నిర్వా హ కులు (చైర్మన్) ముప్పాళ్ల శ్యామ సుందరరాజు ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకులు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజ లను నిర్వహించారు. ఈ సం దర్భంగా దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలం కరించిన మండపం నందు త్రిముఖ దుర్గాదేవిని దుర్గా దేవిగా అలంకరిం చారు. ఈ సందర్భంగా పలువురు అఘోరీలు, ఉభయదాతలు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దసరా ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామ సుందరరాజు భక్తు లకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక వసతులు కల్పిం చారు. ఉభయ దాతలు, అర్చకుల బృందం, సిబ్బంది, భక్తులు, పర్యా టకులు పాల్గొ న్నారు.





## వైభవంగా చండీయాగం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో దేవి నవరాత్రులు సందర్భముగా మంగళవారం దుర్గా సప్తశతి చండీ యాగం వైభవంగా నిర్వహించారు. దుర్గాష్టమి వేడుకలు కన్నులపండువగా జరిగాయి. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శినమిచ్చారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థానం అర్చకులు చోడా వీరభద్రస్వామి చండీ హెూమం నిర్వహించారు. అనంతరం సుహాసిని పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలులో పాల్గొ న్న భక్తులుకు అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమ ంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, శారద దంపతులు, దేవస్థానం కమిటీ కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, జాయింట్ సెక్రటరీ ఉప్పాల సుబ్బారావు, కమిటీ సభ్యులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మారెళ్ళ ఉమా కాంత్, మతుకుమల్లి భాస్కర్, అగస్త్యరాజు హనుమంతరావు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా కార్యదర్శి కనమర్లపూడి లక్ష్మీ మోహన్, చక్కా హేమలత, ఉప్పాల శ్రీహరి, కారంశెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## వాయులింగేశ్వరుడ్ని దర్శించుకున్న ఆకుపాటి

పామూరు, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి సన్నిధా నంలో వాయు లింగ రూపంలో కొలువైన పరమ శివుని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనం పొందారు. ఆలయ అర్చకులు వేద మంత్రో చ్చారణల మధ్య స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.



## దుర్గాదేవిగా పోలేరమ్మతల్లి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరి ధిలోని కామేపల్లి గ్రామ ంలో వెలిసి ఉన్న పోలేరమ్మ తల్లి దసరా నవరాత్రుల సంద ర్భం గా తొమ్మిదవ రోజున దుర్గాదేవి అలంకరణ పోలేరమ్మ తల్లిని అలంకరించినట్లు ఆలయ నిర్వహణ అధికారి వై.బైరాగి చౌదరి తెలిపారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్పీ



చీరాల, మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఖైని, గుట్కా, పొగాకు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఈగల్ టీం ఇన్చార్జ్ దుర్గాప్రసాద్ అన్నారు. మత్తు పదార్థాల వినియోగంపై యువత, ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావడానికి చీరాల సబ్ డివిజన్ శక్తి టీం, బాపట్ల ఈగల్ సెల్ సంయుక్తంగా మంగళవారం స్థానిక కె.ఎస్.ఆర్. హ్యాండ్లిమ్స్ వర్క్‌షాప్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈగల్ టీం ఇన్‌చార్జ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మత్తుపదార్థాల నుంచి యువతను రక్షించడమే లక్ష్యం అని నేటి యువతలో మత్తు పదార్థాల వ్యసనం పెరిగిపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఖైని, గుట్కా, పాన్‌పరాక్ వంటి వాటితో మొదలయ్యే ఈ వ్యసనం క్రమంగా గంజాయి వంటి అత్యంత ప్రమాద కరమైన మత్తు పదార్థాల వైపు మళ్లుతోందని తెలి పారు. అటు వంటి వారిలో చైతన్యం తీసుకురా వడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరిం చారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు ఈగల్ టీం, శక్తి టీం కలిసి 'గంజాయి వద్దు బ్రో–మత్తు మీద యుద్ధం' అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. బాపట్ల జిల్లాలోని ప్రతీ గ్రామం లోనూ నియోజకవర్గంలోనూ మత్తుపై అవగాహన కల్పించేందుకు నిరంతరంగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**శక్తి యాప్ బాల్యవివాహాలపై ప్రత్యేక అవగాహన**

శక్తి టీం కానిస్టేబుల్ సుబ్బారావు మాట్లాడు తూ ముఖ్యంగా యువతులు ఆడపిల్లల కోసం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 181, 1972, 1930, 1091 గురించి ప్రజలకు వివరిం చారు. బాల్యవివాహాలను నిరోధించడంపై కూడా శక్తి టీం ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ కార్య క్రమం లో కానిస్టేబుల్స్ సునీత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అలంకరణలో అమ్మవారు



దొనకొండ, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా తోమిదవ రోజు ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న జగన్మాత ఈశ్వరి దేవి కనకదుర్గ అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి మణి బాబు శర్మ గణపతి పూజ పంచామృత, అభిషేకములు, అమ్మవారి అష్టోత్తర శతనామావళి, చక్ర అర్చన, సామూహిక కుంకుమ పూజలు చేసి శ్రీ గోవిందమాంబ, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి మహా నైవేద్యాలు సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు. ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి మాట్లాడుతూ బుధవారం మహిషాసురా మార్థినిగా భక్తులకు దర్శనమిస్తుందని భక్తులు దర్శించుకుని తరించాలన్నారు. చుట్టూ ప్రక్కల గ్రామాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు మనీ బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. గుట్టమీదిపల్లి వాస్తవ్యులు పీక్కిలి వీర భోగ వసంతరాయలు, పద్మజ దంపతులు ఆల్పాహారం ఏర్పాటు చేశారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొనాలి



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొనాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. దర్శి నియోజకవర్గంలోనీ మీ వార్డ్, గ్రామ, మండలం పరిధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని నాయకులు టౌన్ గ్రామ, డివిజన్, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పార్టీ పదవుల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మీ పరిధిలోని సచివాలయం అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్ళి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

## అనారోగ్య బాధితులకు మానవత అండ




పామూరు, మేజర్‌న్యూస్: మానవత సంస్థ ఆర్థిక సహాయం చేసి అనారోగ్య బాధితులను ఆదుకుంది. తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన ముగ్గురికి బాసటగా నిలిచి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున సహాయాన్ని అందించింది. మంగళవారం ఉదయం పట్టణంలోని దివ్యజ్ఞాన సమాజం ప్రాంగణంలో సహాయ కార్యక్రమం జరిగింది. కొందరు అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమై ఉంగగా, ఒకరు కంటి చూపు కోల్పోయి దయనీయ పరిస్థితిలో ఉన్నారు. విరాట్‌నగర్‌కు చెందిన రంగమ్మ, పట్టణానికి చెందిన లీలావతి, తాతాయపల్లె గ్రామానికి చెందిన అంకమ్మలకు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మానవత సంస్థ డైరెక్టర్ పువ్వాడి రాంబాబు మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అవసరమని, బలహీన వర్గాల పట్ల ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, డైరె క్టర్ పువ్వాడి రాంబాబు, అధ్యక్షు లు వెండి దండి వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి తూడేడ్డి వెంక టేశ్వర రావు, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, మెడబలిమి మునలయ్య, బి.ఎస్.రం గారెడ్డి, ముప్పాళ్ళ నంసరాజు, ముక్కు తిరుపతి రెడ్డి, తోట రమేష్, పి. వెంకటాద్రి, కోమటి రమేష్, ఆకుల మాల్యా ద్రి, యు. మధుసూదన్ రెడ్డి, మున్నెల్లి తిరుపతి రెడ్డి, పంతులు తదితరులు పాల్గొన్నారు.



ఆకుచుట్టు పురుగుకు నివారణ

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రస్తుత వరి పైరు పిలకలు సఖియా దశలో ఉందని ఈ దశలో ఆకు చుట్టు పురుగు ఆశించిందని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం మండలములోని బొర్రావారిపాలెం లో ఈ పంట సూపర్ చెక్ ను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ పురుగు యొక్క లార్వా ఆకుల మధ్య భాగంలోని ప్రతి హరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు తెల్లగా మారి దిగుబడి 10 నుండి 20 శాతం తగ్గే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు తొలి దశలో ఆజాది రిట్టిన్(వేప) గింజల కషాయం పిచికారి చేయాలని పురుగు ఉధృత ఎక్కువగా ఉన్నప్పుడు లేమడ సాయిలో త్రిన్ 2.0 యం.ఎల్ లేదా అన్ఫిట్ 1.5 గ్రాముల లేదా క్లోరి ఫైరి పాస్ 2 యం ఎల్ లీటర్ నీటికి 200 లీటర్లు నీటిలో పిచికారి చెయ్యాలని ఏవో సూచించారు.

## మహిషాసురమర్దిని అలంకరణలో వాసవి అమ్మ



అద్దంకి, మేజర్‌న్యూస్: శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు మంగళవారం అమ్మవారినీ మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు ఎటువంటి సౌకర్యం కలగకుండా పాలకమండలి అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వరరావు, కార్యనిర్వహక అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివా సరావు, ప్రధాన కార్యదర్శి అర్మపల్లి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోకూరి శ్రీనివాసరావు, కోశాధికారి నేరళ్ల శ్రీనివాసరావు, మరియు పాలక వర్గం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


## దుర్గాదేవి అలంకరణలో కామాక్షిదేవికి పూజలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని అతిపు రాతన మహిమాన్విత శ్రీకామాక్షి సమేత చంద్ర మౌళీశ్వరస్వామి దేవస్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా జరుగు తున్న దసరా ఉత్సవాలలో తొమ్మిదవరోజు మంగళ వారం శ్రీకామాక్షి అమ్మవారిని దుర్గాదేవి గా అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు కొల్లిపరశ్రీకృష్ణశర్మ అధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా మంగళవారం ఉదయం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదాతలచే దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి పూజలుచేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భజనలు భక్తిపాటలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పోలీస్ స్టేషన్‌ను పర్యవేక్షించిన డిఎస్పీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు పోలీస్ స్టేషన్‌ను కందుకూరు డి.ఎస్.పి సిహెచ్.వి. బాలసుబ్రమణ్యం మంగళవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలపై ప్రత్యక శ్రద్ధ తీసుకొని వాటిని పరిష్కరించి బాధితులకు సత్వరం న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాని ఎస్ఐ కె.అంకమ్మకు సూచించారు. డి.ఎస్.పి వెంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ అన్వర్ బాషా ఉన్నారు.

# అర్హులైన పేదలకు 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి: కంకణాల



చీమకుర్తి, మేజరన్యూస్: అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని పక్కా గృహాల నిర్మాణానికి కనీసం 6 లక్షలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో గత ప్రభుత్వం కేటాయించిన జగనన్న కాలనీలు, పక్కా గృహాల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లామల్లి లో జగనన్న కాలనీ గ్రామంలో రెండు ప్రాంతాలలో లేఔట్లు వేశారని ఒక ప్రాంతంలో 230 గృహాలు మంజూరు కాగా 25 గృహాలు మాత్రమే పూర్తిగా నిర్మాణం జరిగిందని, మరొక 25 అరకోరగా నిర్మాణం జరిగాయని తెలిపారు. మరో రెండు ప్రాంతాల్లో 45 ఒకచోట కేటాయించగా ఏడు ఇల్లు కొంత నిర్మాణం జరిగాయని, మరోచోట 11 కేటాయించగా ఒకటి కూడా నిర్మాణం జరగలేదని తెలిపారు. చీమకుర్తి పట్టణంలో ప్రత్యేకంగా 461 పక్కా గృహాలు ప్రత్యేక కేంద్రీకరణ పెట్టి నిర్మించాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది అయినా అక్కడ కూడా 461 లో 151 పునాదులు కూడా తీయలేదని, 234 ఇల్లు బేస్ మట్టం వరకు వేశారని, 12 లెంటిల వరకు, 60 స్లాబ్ వరకు వేసారని అన్నారు. 4 మాత్రమే పూర్తిగా నిర్మాణం జరిగాయని తెలిపారు. ప్రభుత్వం కనీసం మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని, ఆరు లక్షల చొప్పున పక్కా గృహ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పాత లేఔట్లలో ఇళ్ల నిర్మాణం జరగని ప్రాంతాలలో స్థలాలను సర్దుబాటు చేసి లబ్ధిదారులకు మూడు సెంట్లు స్థలం ఇస్తామన్నమాట ఇప్పటికీ నెరవేరలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, మండల కమిటి సభ్యులు బొంతా భాస్కరరావు, మెండెం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదల పక్షాన నిలిచే ప్రభుత్వం

పామూరు, మేజర్‌న్యూస్: పేదల పక్షాన ఎప్పుడూ నిలిచి బాసటగా నిలిచేది టిడిపి ప్రభుత్వం అని ముఖ్యమంత్రి సహాయనిధి రూపంలో అందే ప్రతి రూపాయి పేద కుటుంబాల భవిష్యత్తుకు బలం చేకూర్చుతుంది అని మండల టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్. గౌస్ బాష అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో యస్‌కె బీబీకి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌస్ బాషా, పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోబినా మోలాలి, మాజీ వార్డు మెంబర్ సింగనపల్లి హాజీ మస్తాన్ పాల్గొన్నారు.

# ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ

## ఘన వీడ్కోలు పలికిన పోలీసులు, ఎస్పీ ఘన సన్మానం



ఒంగోలు, మేజర్ న్యూస్ : సుదీర్ఘకాలంగా జిల్లా పోలీసు శాఖలో అంచెలు అంచెలుగా వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ ఏఆర్ అడిషనల్ ఎస్పీ కొల్లూరు శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కల్యాణ మండపంలో నిర్వహించిన సన్మాన కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను బహుకరిస్తూ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘంగా 34 సంవత్సరాలపాటు పోలీసు శాఖలో విధులు నిర్వ హించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ సిఐ దేవప్రభాకర్, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు వన్‌టౌన్ నాగరాజు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామి రెడ్డి, ఎఆర్ఎస్సైలు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మెగా డిఎస్సీలో కొండేపి యువకుడికి ఉద్యోగం

## అభినందించిన మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మెగా డిఎస్సీ ఫలితాల్లో కొండేపి యువకుడు కొమ్ము కోటి పిఈటి ఉద్యోగం సాధించారు. సెప్టెంబర్ 25వ తేదీన అమరావతిలో జరిగిన మెగా డిఎస్సీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెద్దల చేతుల మీదగా కోటి ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి నివాసంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్సీ పరీక్షల్లో ఎస్‌ఏ పిఈ నందు జిల్లా 15వ ర్యాంకు, పిఈటి నందు రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించిన కోటిని మంత్రి అభినందించారు. పిఈటిగా ఎంపిక కావడంపై కోటికి అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్దితికి వెళ్లాలని మంత్రి స్వామి కోటిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండేపి పెద్దలు ఉన్నారు.



# 2న మల్లవరం శ్రీవెంకటేశ్వర ఆలయంలో కల్యాణ కట్ట, వసతి గదులు ప్రారంభం

## బ్రోచర్‌ను ఆవిష్కరించిన మల్లవరం శ్రీవారి వనం కమిటీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండలం మల్లవరం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రాంగణం లో నూతనంగా నిర్మించిన శ్రీవారి సదనం కళ్యాణకట్ట, వసతి గదులను అక్టోబర్ 2న గురువారం విజయదశమి పర్వదినాన ప్రారంభిస్తున్నట్లు మల్లవరం శ్రీవారి వనం కమిటీ గౌరవ అధ్యక్షులు కావూరి వాసు, అధ్యక్షులు మార్నేని కృష్ణారావు తెలియజేశారు. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించి బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతన ఆలయమైన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం కళ్యాణకట్ట, శ్రీవారి సదనం, వసతి గదులను దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శ్రీవారి వనం కమిటీ ద్వారా భక్తులు తలనీలాలు సమర్పించుకోవడం కోసం కేశఖండనశాల, గిరి ప్రదక్షణ వలయం, భక్తుల ఆకాంక్షల మేరకు ఆలయ ఉత్తరం వైపున నక్షత్ర వనం, రాశి వనం, దేవత వృక్షాలు, తదితర వాటిని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం కూడా పర్యాటకశాఖ, ప్రైవేటు సంస్థల సహకారంతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సన్నహాలు జరుగుతు న్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బోయపాటి రవి, కోశాధికారి మన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండా వైద్యసేవలు

**మొదటి పేజీ తరువాయి** వైద్య సేవలు అందడంలో ఏవైనా సమస్యలు ఉన్నా లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించిన వైద్యులకు ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్‌కు కేటాయించిన ఫోన్ నెంబర్ల కు ఫోన్ చేయవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ కళాశాల నుండి 50 మంది వైద్యులను, కమ్యూనిటీ వైద్యశాలల నుండి 20 మంది వైద్యులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వీరితో పాటు అనుభవం కలిగిన ఎం.ఎల్.హెచ్.పి లను వీరికి సహాయకులుగా నియమించడం జరిగింది. ప్రతి నియోజకవర్గంలో పర్యవేక్షణకు ఒకరిని ప్రోగ్రాం అధికారిగా నియమించడంతో పాటు ప్రతి మండల పరిధిలో ఒక 108 వాహనంను అత్యవసర కేసుల నిమిత్తం ప్రతి పిహెచ్సికి మ్యాప్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉమెన్ జాబితాను ముందస్తు జాగ్రత్తలు నిమిత్తం అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



# ఉపాధ్యాయురాలు మంజులకు సర్టిఫికేట్ ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నాగులుప్పలపాడు ఎంపిపిఎస్ నుంచి ఉపాధ్యాయురాలు వై. మంజుల ఢిల్లీలో సర్టిఫికేట్‌ను అందుకున్నారు. ఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల నుంచి ఎస్సీఈఆర్టీ ద్వారా ఎంపిక చేసిన 68 మంది ఉపాధ్యాయులకు రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్‌పై శిక్షణ నిర్వహించారు. సెప్టెంబర్ 10 నుండి 24 వరకు జరిగిన ఈ శిక్షణలో నాగులుప్పలపాడు ఎంపిపిఎస్ నుండి ఉపాధ్యాయురాలు వై. మంజుల పాల్గొన్నారు. ఈ శిక్షణలో పలు అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో రాష్ట్ర సాంస్కృతిక వరసత్వ సంపద, గొప్పదనం, అవతరణ, సంప్రదాయాలు, కళలు, మహానుభావులు, ఒంగోలు గిత్త తదితర అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారు. సీసీఆర్‌టి డైరెక్టర్ రాజీవ్ కుమార్ చేతుల మీదగా ఉపాధ్యాయురాలు మంజూరు సర్టిఫికేట్‌ను అందుకున్నారు.

# నేటి నుంచి గ్రానైట్ ఫ్యాక్టరీలు మూత

**మొదటి పేజీ తరువాయి** జారీ చేసిందని తెలిపారు. చీమకుర్తి ప్రాంతం నుంచి ఎగుమతి అయ్యే ప్రతి ఖనిజంపై సీనరీ వసూలు హక్కు ఏఎంఆర్ సంస్థకు ఉంటుందని వివరించారు. పాలిషింగ్ యూనిట్ల యజమానులు స్లాబ్ సిస్టం కింద ప్రస్తుతం ఒక్క కట్టర్ కు రూ .27వేలు ప్రభుత్వానికి సీనరీ జిగా చెల్లిస్తున్నారని, అక్టోబరు ఒకటవ తేదీ నుండి ప్రస్తుతం ఆ సీనరీజికి అదనంగా ఎనిమిది వేలు యజమానులు సేనరేజీగా చెల్లించాలని ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. అంటే ఒక కట్టరుకు 35 వేలు చెల్లించాల్సి వస్తుందని, దీనికి తోడు అదనంగా కొంత బిల్లు చెల్లించాల్సి ఉందని ఏఎంఆర్ సంస్థ ప్రతిపాదన తీసుకొచ్చిందని తెలిపారు. అసలే నష్టాలతో నడుస్తున్న ఫ్యాక్టరీ యజమానులు ఈ అదనపు ప్రతిపాదనలను తిరస్కరించారు. ఈ నేపథ్యంలో బుధవారం వీటీసీలో జరిగిన ఫ్యాక్టరీ యజమానుల సమావేశంలో యజమానులు తమ బాధలను వెలిబుచ్చారు. సీనరేజీ 35 వేలు చెల్లించలేమని స్పష్టం చేశారు. చీమకుర్తి ప్రాంతంలో గ్రానైట్ పరిశ్రమలన్నీ సుమారు 60 శాతం వరకు రాయితీ కింద శ్లాబు సిట్టంలో ఉన్నాయని, అదనపు భారాలను మోసే పరిస్థితుల్లో పరిశ్రమలు లేవని వాటి యజమానులు సమావేశంలో ఆవేదన వెలిబుచ్చారు. సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. అక్టోబర్ 1 నుంచి గ్రానైట్ ఫ్యాక్టరీలు పూర్తిగా బంద్ చేయాలని, ప్రభుత్వానికి మైనింగ్ బిల్లులు చెల్లించరాదని, క్వారీల నుంచి ముడిరాయి కొనుగోలు చేయరాదని తీర్మానించారు. తీర్మాణాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, తీర్మాణాలను ఫ్యాక్టరీ యజమానులు కచ్చితంగా అమలు చేయాలని తీర్మానించారు. చిన్నతరహా పరిశ్రమలను ఆదుకోవాల్సిన సమయంలో భారాలను మోపవద్దని కోరారు. సమావేశంలో చీమకుర్తి ప్రాంత ఫ్యాక్టరి యజమానుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ రమణయ్య, గౌరవ అధ్యక్షులు సిహెచ్ మస్తాన్‌రెడ్డి, జి.నాగయ్య, ఆర్‌ఎల్‌పురం ఏరియా సంఘం అధ్యక్షులు ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, మలినేని వెంకటేశ్వర్లు, బూధవాడ ఏరియా సంఘం అధ్యక్షులు లగడపాటి శ్రీనివాసరావు, భవాని ప్రసాద్, ఏలూరు రోడ్డు సంఘం అధ్యక్షులు సుబ్బారావు, మన్నం శ్రీధర్‌బాబు, క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, చలపతిరావు, పమిడి సురేష్, దాదాపు 600 మంది ఫ్యాక్టరీ యజమానులు పాల్గొన్నారు.

# కొరవడిన పర్యవేక్షణ!!

**మొదటి పేజీ తరువాయి** వివిధ కేటగిరీలకు చెందిన కాలువలు 502 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి. అందులో భారీగా మురుగు నీరు పారే కాలువలు 49.50 కిలోమీటర్లు, మీడియం డ్రెయిన్లు 63.50 కిలోమీటర్లు, మైనర్ సైడ్ డ్రెయిన్లు 300.50 కిలోమీటర్లు, కాచ్ఛా కాలువలు 88.50 కిలోమీటర్లు మేర విస్తరించి ఉన్నాయి. నగరంలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు ప్రతి రోజు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. ఉదయం డోర్‌టుడోర్ చెత్తసేకరణ చేసి, మధ్యాహ్నం ప్రతి కార్మికుడు వారి పరిధిలో కాల్వలు శుభ్రం చేయాలనేది ప్రణాళిక. అయితే అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగా ఈ కాల్వల శుభ్రత సక్రమంగా జరగడం లేదనే విమర్శలు న్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలోని ఖాళీ స్థలాలలో మురుగు చేరింది. కాల్వలు కూడా అక్కడక్కడా చెత్తా,చెదారంతో నిండి మురుగు ముందుకు కదలడం లేదు. పర్యావరసానంగా నగరంలో ఇటీవల దోమల ఉధృతి పెరిగింది. పారిశుధ్య కార్యకలాపాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కాల్వలపై పెరుగుతున్న ఆక్రమణలు

డ్రైనేజీలపై ఆక్రమణలు నగరంలో విపరీతంగా పెరిగాయి. పెద్దపెద్ద కట్టడాలు చేసిన వారు కాల్వల మీద ఆక్రమణలు చేసి ర్యాంపులు కడుతున్నారు. వర్షాలు వచ్చినప్పుడు ఈ ర్యాంపుల కింద చెత్తా, చెదారం అడ్డుపడటంతో ఆ కాల్వల నిర్వహణ కూడా శానిటేషన్ సిబ్బందికి భారంగా మారుతోంది. టౌన్ ప్లానింగ్ సిబ్బంది కాల్వల ఆక్రమణ మీద దృష్టి పెట్టాల్సిన ఉంది. ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది కాల్వలు కట్టేటప్పుడు సరైన ప్రణాళికా బద్ధంగా నిర్మాణాలు చేయాలి. సరైన అవుట్ లెట్లు ఇవ్వకుండా నిర్మాణాలు చేస్తుండటంతో కాల్వలలో మురుగు సాఫీగా సాగడం లేదు. శానిటేషన్ సిబ్బంది మైనర్ సైడ్ డ్రెయిన్స్ నిర్వహణ మీద పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఈమూడు శాఖల సమన్వయలోపం కారణంగా నగరంలో చిన్నపాటి వర్షాలకే మురుగు కాల్వలు పొంగి పొర్లే పరిస్థితులు ఉన్నాయి. కార్పొరేషన్‌కు చెందిన మూడు శాఖలు సమన్వయంతో పనిచేస్తే నగరంలో డ్రెయినేజీల నిర్వహణ లో మెరుగైన ఫలితాలు ఉంటాయని ప్రజలు భావిస్తున్నారు.

### పర్యవేక్షణకు తగ్గుతున్న ప్రాధాన్యత


నగరంలో సుమారు 700 మంది కార్మికులు పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్నారు. వీరిపై 70 సచివాలయాల నుంచి పర్యవేక్షకులుగా సచివాలయాల హెల్త్ సెక్రటరీలు ఉన్నారు. కార్పొరేషన్ నుంచి మరో 50 మంది హెల్త్ సూపర్ వైజర్లు ఉన్నారు. వారి పైన శానిటరి ఇన్స్‌పెక్టర్లు. సూపర్ వైజర్లు ఉన్నారు. పారిశుధ్య కార్మికులు చేత చేయించే పనిలో లోపాలు ఉన్నాయనే విమర్శలు ఉన్నాయి. ఉదయం పూట సంపూర్ణంగా డోర్ టు డోర్ చెత్త సేకరణ పనులు చేస్తున్నారు. మధ్యాహ్నం తరువాత కాల్వలు శుభ్రం చేయించడంలో సచివాలయ సిబ్బంది, ఇతర పారిశుధ్య పర్యవేక్షకులు విఫలమవుతున్నారనే విమర్శ ఉంది. వీరందరిని సమన్వయం చేయాల్సిన హెల్త్ ఆఫీసర్ పని కూడా అంతంత మాత్రంగానే ఉందని విశ్లేషకుల నుంచి విమర్శలు వినపడుతున్నాయి.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలానికి చెందిన 13 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో కూచిపూడి గ్రామంకు చెందిన రామినేని వసుంధర దేవి కి రూ 41,084 లు, తాళ్లూరి రామారావు కు రూ 40,000 లు, రెడ్డి జగన్నాథమ్మ కు రూ 26,168 లు గోవాడ గ్రామంలోని ఉప్పాల సువర్ణ కుమారి కి రూ 1,30,000 లు,కొసరాజు శ్రీలత కు రూ 40,100 లు, ప్యాపర్రు గ్రామానికి చెందిన , ఆలపాటి జయప్రద రూ 20,524 లు, తగరం సీతమ్మ కు రూ 20,000 లు, మోపర్రు గ్రామానికి చెందిన మోపర్తి రాంబాబు కు రూ 20,000 లు, యక్కాల రాజ్యం కు రూ 40,350 లు, పాంచాలవరం గ్రామంకు చెందిన మేకా శ్రీదేవి కి రూ 48,365 లు, ఇంటూరుకు చెందిన తన్నీరు పెదమస్తాన్ కు రూ 43,926 లు, తడికమళ్ళ రమాదేవి కి రూ 49,300 లు అమృతలూరు గ్రామంకు చెందిన మండే హర్ష వర్ధన్ కు రూ 24,360లు మొత్తం రూ 5,44,177లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి,శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం అందించారు.

## రాచూరి పెద్దమ్మతల్లికి దుర్గాదేవి అలంకరణ



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా సిఎస్ పురంలోని వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానం నందు తొమ్మిదవ రోజు మంగళవారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరణ చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పెద్దమ్మతల్లి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో దుర్గాదేవి అలంకరణ చేసి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా విజయదశమి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు తెలిపారు.



## వరద బాధితులకు ఆర్థిక సాయం

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని వరద బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించిన కొల్లూరు ఎస్ఐ జానకి అమర వర్ధన్. మంగళవారం కొల్లూరు బాలికొన్నత పాఠశాల పునరావాస కేంద్రంలో ఉన్న మూడు కుటుంబాలకు తన వంతు సాయంగా 15 వేల రూపాయలను కొల్లూరు ఎస్ఐ అమర వర్ధన్ అందజేశారు.



## `వాహనదారులకు ఎస్సై కౌన్సిలింగ్

టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా యస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ సిహెచ్ హాజరతయ్య ఆధ్వర్యంలో టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు మంగళవారం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా టంగు టూరు గ్రామంలో మోటార్ సైకిళ్లకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించి నడుపుతున్న యువకులను ఆపి సదరు మోటార్ సైకిళ్లకు బిగించి ఉన్న అధిక శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్లను తీయించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. వారిపై కేసు నమోదు చేశారన్నారు. మోటార్ సైకిల్‌పై అతి వేగం గా వెళ్లేటువంటి యువకులకు, తల్లిదండ్రులకు పిల్లలను జాగ్రత్త చేసుకోవాల్సిందిగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారన్నారు.

## 'మహా పాపం' వాల్‌పోస్టర్ విడుదల



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని నాటి జగన్ ప్రభుత్వం దొంగల దోపిడీకి అడ్డాగా మార్చిందని, మీరు చేసిన మహా పాపానికి మూల్యం తప్పదు అని మండల తేదేపా అధ్యక్షుడు పోద వీరయ్య అన్నారు. మంగళవారం చిన్నగంజాం మండలం తేదేపా కార్యాలయంలో మండల అధ్యక్షు, కార్యదర్శిలు పోద వీరయ్య, అబ్దుల్ కలాం అజాద్ అధ్వర్యంలో మండల తేదేపా నాయకుల సమక్షంలో తిరుమల తిరుపతిలో జరిగిన మహా అపచారానికి నిరసనగా మహా పాపం వాల్ పోస్టర్ ను మండల అధ్యక్షుడు పోద వీరయ్య, నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకన్న డబ్బుకు ట్రస్టీగా ఉండాల్సిన వారు నేరస్థులతో కుమ్మక్కై దేవుడినే మోసం చేశారని దినికి ఖచ్చితంగా అప్పాటి నాయకులు, అధికారులు సమాధానం చేప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రగుట్ట శ్రీహరి బాబు, నక్కల వీర రాఘవులు, రాయని ఆత్మారావు, మోటుమర్రి రామసుబ్బారావు, చేరుకురి రాఘవులు, నరహరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, సందు శ్రీనివాసరావు, తుమ్మలపేంట జయరావు, రాజు ఉదయ్ రెడ్డి, నరసింహారావు, వడ్లమూడి సత్యనారాయణ, యేసు నారాయణ, జిలానీ, ధన రాజ్, లక్ష్మయ్య, రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ బహిష్కరణ విషయంలో ఎస్సై చాకచక్యం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఈతముక్కల పంచాయతీ పరిధిలో చెంచు పాపాయిపాలెం పట్టపు పాలెం కు చెందిన మాజీ సర్పంచ్ బసంగారి ప్రసాద్ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసిన విషయం తెలిసింది. కొత్తపట్నం ఎస్ఐ వి.సుధాకర్ సంఘటన స్థలానికి సోమవారం ఉదయం చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. గ్రామస్తులు గ్రామ కాపులతో చర్చలు జరిపి అసలు విషయం తెలుసుకొని రెండు వర్గాలను శాంతింప చేయడంలో సఫలీకృతులయ్యారు. మాజీ సర్పంచ్ ప్రసాద్ గ్రామంలో తీసుకున్న డబ్బు అరవై వేల రూపాయలను రెండు రోజుల్లో చెల్లించే విధంగా ఒప్పందం కుదిరిచ్చి తాళాలు వేసిన గ్రామ కాపులతోనే ఇంటి తాళం తీయించడం జరిగింది. గ్రామ కాపులు ప్రసాద్ జీవనోపాధిని నిలుపుదల చేశారని బాధితుడు ఎస్సై ముందు వాపోయారు. దీంతో ఎస్ఐ సుధాకర్ అతని జీవనోపాధిని నిలుపుదల చేసే హక్కు ఎవరికీ లేదన్నారు. డబ్బులు చెల్లించిన పిదప గ్రామ కాపులు ప్రసాద్ జీవన ప్రదేశంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రసాద్ తల్లి రాములమ్మ చర్చికి వెళ్లే విషయంలో ఎవరి ఇష్టం వారిదని ఎవరిని ఆపకూడదన్నారు. గ్రామస్తులతో స్నేహభావంతో మెలగాలని ప్రసాద్‌కు సూచించారు. ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ తిరిగి చేయాలని గ్రామస్తులకు సూచించారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

## ఘనంగా కోటేశ్వరరావు పదవీ విరమణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: మూడు దశాబ్దాలకు పైగా ఆదాయపన్ను విభాగంలో అంకితభావంతో సేవలందించిన భూదాల కోటేశ్వరరావు, ఐఆర్ఎస్ హైదరాబాద్‌లో ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ హోదా నుండి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని ఓ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు ఉన్నతాధికారులు, సహచరులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎస్.ఆర్.సి ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కూడా ఈ కార్యక్రమానికి హాజరై, కోటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ "మూడు దశాబ్దాలకు పైగా ఆదాయ టపన్ను విభాగంలో అచంచలమైన అంకిత భావంతో సేవలందించి, అత్యున్నత హోదాలో పదవీ విరమణ చేసిన పశ్చిమ ప్రకాశం జిల్లా వాస్తవ్యులు భూదాల కోటేశ్వరరావుకి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేసి ఆయన భవిష్యత్తు జీవితం ఆరోగ్యం, ఆనందం, సౌభాగ్యంతో నిండి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.




## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌పై అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తానచింతలగ్రామ ఎస్సీకాలనీలో పౌరహక్కుల దినోత్సవసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శి ఏఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ కులవివక్ష, అంటరానితనం, నిర్మూలనకై, జస్టిస్ పున్నయ్యకమిషన్ సిఫార్సు మేరకు ప్రతి నెల 30వ తారీఖున, దర్శి మండలంలో జరుగుతున్నటువంటి అంటరానితనం, దళితులకు రెండు గ్లాసుల పద్ధతి, నిర్మూలనకై తమ వంతు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ప్రేమ్ కుమార్, రాచ పూడి మోషే, తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ గోపాలుని సాయి కిరణ్, ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయం సిబ్బంది రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, నజీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలతోనే సమాజం మనుగడ

దర్శి, మేజర్‌న్యూస్: చంద్రన్న పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ ఆదేశాలతో, గురువు అచ్చెన్నాయుడు ఆశీస్సులతో దర్శి మండలం, పాపిరెడ్డి పాలెం పంచాయతీ మూర్తుల యలమంద రెడ్డి,మాజీ ఎంపీటీసీ సుబ్బారెడి, కోటి రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు ను టిడిపి నాయకులు పరిటాల సురేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ పిల్లలందరూ గ్రీన్స్ లీడర్‌గా ఎదగాలి అని, ప్రకృతి చెట్లు పర్యావరణకు తొలిమెట్టు అని తెలిపారు. కరోనా సమయంలో ఆక్సిజన్ అందక చాలా మంది చనిపోయినారు అని, అదే మన ఇంటి ఆవరణలో చెట్లు ఉంటే ఆక్సిజన్ అందేది అని వివరించారు. పుట్టిన రోజు సందర్భంగా అందరూ కలిసి మొక్కలు నాటడం మంచిది అని సురేష్ అన్నారు.



## బ్యాంకింగ్ సేవా సర్వీస్‌పై అవగాహన

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహామదాపురం పాఠశాల విద్యార్థులకు ఐటీ ఐటిఈఎస్ ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సులతో నైపుణ్యాభివృద్ధి వోకేషనల్ విద్యార్థులు మరియు ట్రేడ్లలో భాగంగా పది రోజులపాటు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో వివిధ వృత్తి విద్యా సంస్థలలో పాల్గొన్నారు ఆన్లైన్ సేవ సర్వీస్, బ్యాంకింగ్ సేవ సర్వీసు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు వృత్తి విద్యా నైపుణ్యంపై అవగాహన కల్పించినందున విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. మన జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్ కిషోర్, ఇంటర్న్‌సిటీ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు విలువైన సలహాలు సూచనలు అందించారు. ఒకేషనల్ ట్రైనర్స్ బి.వెంకట కృష్ణారెడ, ఎం.భారతి, పీఎం పాఠశాల హెచ్‌ఎం వి.రాధాకృష్ణకి విద్యార్థులు, ఒకేషనల్ ట్రైనర్స్ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

## మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**– టిడిపి యువనేత మన్నేపల్లికార్తీక్**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగను పురస్కరించుకుని మండలప్రజలకు అదేవిధంగా సిఎస్ పురం గ్రామపంచాయతీ ప్రజలకు ముందస్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల టిడిపి యువనేత, సి.ఎస్.పురం పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ప్రజలకు సకలదేవతల ఆశీస్సులు అందించి పాడిపంటలు సిరిసంపదలు కలిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రజలు ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని దేవీఅనుగ్రహం పొంది విజయాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజలకు హృదయపూర్వక ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి స్వామిని కలిసిన ఎస్పీ హర్షవర్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని మంగళవారం ప్రకాశం జిల్లా నూతన ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తూర్పునాయుడు పాలెంలోని మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం పలు విషయాలు మాట్లాడారు.

## నేడు ఎంపి మాగుంట ఒంగోలుకు రాక





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలుకు రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 5 గంటలకు నగరంలోని ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 7.30కి ఒంగోలులో విజయదశమి దేవీ నవరాత్రుల సందర్భంగా పలు దేవాలయాలలో నిర్వహించు పూజా కార్యక్రమాలలో పాల్గొంటారు. 2వ తేదీన ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9.30కి ఒంగోలులో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.30కి ఒంగోలులో గుంటూరు రోడ్డులో ఇనాబత్తిన రాము దీప స్లీప్ మాట్రేస్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 2 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# పేదల ఆరోగ్యానికి 'సీఎం రిలీఫ్' కొండంత భరోసా

### 63 మందికి రూ.32.23 లక్షలు సీఎం సహాయనిధి మంజూరు
### చెక్కులను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.32.23 లక్షల నిధుల చెక్కులను 63 మంది లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందని మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ఆపకుండా సమర్థంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం కోట్లాది నిధులను వెచ్చిస్తుందన్నారు. ఆరోగ్యం కొరకు వైద్యశాలలలో చేరి, అధిక ఖర్చుతో ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. దుర్గాష్టమి పండుగ రోజున 63 మందికి రూ.32.23 లక్షల రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నగదును చెక్కు రూపంలో లబ్ధిదారులకు అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తదుపరి





కొండపి నియోజకవర్గంలో 880 మందికి 7.27 కోట్ల నిధులను సీఎంఆర్ఎఫ్ కింద అందజేశామన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమ కొరకు త్వరలోనే సంజీవిని కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంతో పేదలను ప్రతినెల ఆదుకుంటుందన్నారు. శ్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఆటో డ్రైవర్ల సేవలకు రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని మరో రెండు రోజుల్లో అందిస్తుందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి నిధి అందిస్తుందన్నారు. దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను అర్హులైన వారందరికీ ఇస్తున్నట్లు వివరించారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలందరికీ ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు 16 వేల డీఎస్సీ పోస్టులను భర్తీ చేయగా, మరో ఆరువేల పోస్టులను పోలీస్ శాఖలో భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకునేందుకు కూటమి సిద్ధం

### పల్లిపాలెంలో పర్యటించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజలు ఆందోళన చెందవద్దు వరద ముంపు బాధిత కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెనుమూడి నది పరివాహక ప్రాంతం వరద ముంపునకు గురైన పల్లిపాలెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ పునరావస కేంద్రాలలో ఉన్న ముంపు బాధితులకు మంచి ఆహారం మంచి వసతి వైద్య సదుపాయాలు నిత్యం అందించాలని అధికారులకు సూచించారు. వరద ముంపు తగ్గే వరకు పునరావస కేంద్రాలలోనే బాధితుల ఉండాలని కోరారు. గత పది రోజులుగా లోయర్ బీమా మూసి నదులకు అధిక వర్షాలు పడడం వల్ల కృష్ణానది నిండుకుండలా మారిందని తద్వారా 6 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రానికి విడుదల చేశారని తెలిపారు. దిగువ ప్రాంతంలో యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరు అప్రమత్తమై ముంపు పాత్రలను ముందుగానే గుర్తించి, పునరావస కేంద్రాలకు తరలించి వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 93 శాతం రిజర్వాయర్లు నిండు కుండలా





ఉన్నాయని అన్నారు. యంత్రాంగం అప్రమత్తమై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 28 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో 5783 కుటుంబాలు 14391 మంది పునరావాసం పొందుతున్నారని తెలిపారు. ఎలాంటి సహాయం కావాలన్నా ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ గాని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాని సంప్రదించి సహాయం పొందాలని కోరారు. హెబిటేషన్ రీహెబిటేషన్లుకు కేటాయించిన అధికారులు సిబ్బంది రాత్రి పగలు అక్కడే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి డిఎస్పీ శ్రీనివాసరావు, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఎండిఓ రవిబాబు, సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, కృష్ణా, పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, మండల పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, రేపల్లె రామాంజనేయులు, తాత ఏడుకొండలు, చింతల సుబ్బారావు, దండు ప్రోలు వెంకటేశ్వరరావు, మాజీ మండలం ఉపాధ్యక్షులు కొప్పనాతి రాజశేఖర్, ధనుంజయ, ఆర్ఐ పెదలంక రాంబాబు, విఆర్ఓలు, విఆర్ఏ, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.





కొమరోలు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో నవరాత్రుల వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు: ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దసరా నవరాత్రుల సందర్భంగా భక్తుల రద్దీ నియంత్రణ, శాంతి భద్రతల నిర్వహణ కోసం ఒంగోలు బాలాజీరావుపేటలోని శ్రీ పోలేరమ్మ ఆలయం, శ్రీ కనకదుర్గమ్మ ఆలయం సహా పలు ప్రముఖ దేవాలయాలలో బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు పరిశీలించారు. గంటపాలెం, మస్తాన్ దర్గా ప్రాంతాల్లో కూడా ఊరేగింపు మార్గాన్ని పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా, ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ అధికారులకు సూచనలు చేశారు. ఆలయాల ప్రాంగణంలో, క్యూలైన్లలో, ప్రధాన ద్వారాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు



ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక సంఖ్యలో వచ్చే



వాహనాలు, భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది దసరా ఉత్సవాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సురక్షితమైన, భక్తిపూర్వకమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల నిర్వహణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. దసరా నవరాత్రులు ఉత్సవాలు అయేంత వరకు పోలీసు సిబ్బంది అలసత్వం వహించవద్దన్నారు. ఎస్పీ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ నాగరాజు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.



## షాప్‌లను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

చీమకుర్తి, మేజరన్యూస్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ ఫలాలు ప్రతి ఇంటికి చేరాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తిలో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ లో భాగంగా పట్టణంలోని షాపులను తనిఖీ చేశారు. ప్రతి షాపులో జీఎస్టీ ధరలు తగ్గించే బోర్డులను ఏర్పాటు చేయాలని షాప్ యజమానులకు మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య సూచించారు. కమిషనర్ రామకృష్ణ మాట్లాడుతూ 99 శాతం వస్తువులు ఇప్పుడు 5 శాతం స్లాబ్ లోకి వచ్చాయని, అవి చౌకగా మారాయి అన్నారు. ఇది మీ పొదుపు పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇండ్ల చంద్రశేఖర్ రచించిన రెండు కథా సంపుటాల ఆవిష్కరణ సభ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ కథా రచయిత డాక్టర్ ఇండ్ల చంద్రశేఖర్ రచించిన 'బోరచెక్కు', 'మ్యాజిక్ ఇఫ్' కథల సంపుటి ఆవిష్కరణ సభ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి తెలిపారు. సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగే ఈ ఆవిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ప్రముఖ నాటక రచయిత డాక్టర్ పాటిబండ్ల ఆనందరావు పాల్గొంటారని తెలిపారు. బోరుచెక్కు కథల సంపుటిని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నూకతోటి రవికుమార్, 'మ్యాజిక్ ఇఫ్' కథల సంపుటిని ప్రముఖ సాహితీవేత్త శ్రీరామకవచం సాగర్ ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ రెండు కథా సంపుటలను ప్రముఖ సాహితీ విశ్లేషకులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, కాట్రగడ్డ దయానంద విశ్లేషణ చేస్తారని అన్నారు. కవులు, కథా రచయితలు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని యత్తపు కొండారెడ్డి కోరారు.




## స్వచ్ఛభారత్‌లో డీఎంహెచ్‌వో విజయమ్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాపట్ల డీఎం అండ్ హెచ్‌వో విజయమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశుభ్రత గురించి అధికారి విజయమ్మ మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మ, స్వచ్ఛంద సేవా సంస్థల తరఫున రోజ్ సంస్థ ప్రెసిడెంట్ ప్రసాద్ సపోర్ట్ సంస్థ సెక్రెటరీ పఠాన్ మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.




## రైల్వే స్టేషన్‌లో 'క్లీన్ అండ్ గ్రీన్'

బాపట్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాపట్ల రైల్వే స్టేషన్ నందు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల స్టేషన్ మాస్టర్ మీనన్, జేమ్స్, శ్యాంసుందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రోజ్ సంస్థ ప్రసాద్ ఆధ్వర్యంలో సపోర్ట్ సంస్థ మహమ్మద్ ఖాన్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య జీవనం సాగించాలని చెప్పారు.

# శ్రీ కనకదుర్గదేవిగా వాసవి అమ్మ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం నాటికి 9వ రోజుకు చేరాయి.స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీ కనకదుర్గ దేవిగా,శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ సిద్ధి ధాత్రి దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అమ్మవారి పూజలో తమ్మన రమేష్ బాబు, మాధవి,కోట తాండవ కృష్ణ..లక్ష్మి వెంకట నలిని,ఆలపాటి సురేంద్ర, ఉషారాణి, మద్దుల రామకృష్ణ కుమార్తెలు చరణ్మయి,వైనవలక్ష్మి,తమ్మన రాధాకృష్ణ, సుధారాణి,నాలం మోహన్ బాబు..దీప్తి కూరపాటి సాయి తేజ, శ్రావ్య,బచ్చు గోపాలకృష్ణయ్య, రామ సీత,నడిపల్లి తేజో కృష్ణ చైతన్య, తేజస్విని,గొడవర్తి శేషగిరిరావు..నాగలక్ష్మి,చుండూరు ఉమామహేశ్వరరావు, వెంకటలక్ష్మి,ఆలపాటి భాను ప్రసాద్..మాధవి దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. రాత్రి గం 7లకు దేవి శరన్నవరాత్రులు సందర్భంగా శ్రీ వాసవి అమ్మవారి ఉత్సవ మూర్తికి నవరసఫల సహిత పంచామృతాలతో ఆలపాటి ఉపేంద్ర సునీత దంపతులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వాగ్దేవి బృందగాన సమితి గుంటూరు వారిచే ఆర్గనైజర్లు బి శ్యామల కే ఉషారాణిల ఆధ్వర్యంలో భక్తి సంగీతం పాటకచేరి జరిగింది.బతుకమ్మ పూజలను మాటూరి వెంకట నాగ స్వరూప రాణి,మాటూరు గృహలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.లక్కీ డీప్ ఫ్రైజేను వీనస్ హెర్బల్ బ్యూటీ పార్లర్ ప్రొప్రైటర్ నాలం అరుణ,తూనుగుంట్ల నాగ సుధారాణి రమేష్ లు





స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వర రావు మరియు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## మనుషులు మధ్య కుల వివక్ష ఉండరాదు: ఆర్డీవో

బాపట్ల, మేజర్‌న్యూస్: సమాజంలో కుల వివక్ష లేకుండా ప్రజలందరూ సమానంగా ఉండాలని ఆర్డీఓ గ్లోరియా అన్నారు. మండల పరిధిలో మరుప్రోలు వారిపాలెం పంచాయతీలో పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల హక్కులకు ఎవరు భంగం కలిగించకుండా జీవించాలన్నారు. అలా కాకుండా ప్రజల హక్కులకు భంగం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్న రాతపూర్వకంగా అధికారులకు తెలియజేయాలని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో పాటు అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. గ్రామాలకు మంచినీరు అందించడం కోసం నూతన పైపు లైను నిర్మాణ విషయంలో




అవకతవకలు జరుగుతున్నాయని మంచినీరు అందక గ్రామీణ ప్రజలు అల్లాడిపోతున్నారని సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్డిఓ గ్లోరియా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, ఎంఈఓ నిరంజన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల విభజనపై అభ్యంతరాలు ఉంటే చెప్పండి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో వార్డుల పునర్విభజనపై అభ్యంతరాలు ఉంటే వారం రోజుల లోపు తెలియజేయాలని మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ ఎన్నికలు 2026 నిర్వహించుటలో భాగంగా కనిగిరి పురపాలక సంఘంనకు సంబంధించి ప్రస్తుతము 20 వార్డులు కలవు. ప్రస్తుతము ప్రభుత్వ ఆదేశానుసారం 28 వార్డులుగా ప్రతిపాదించడం జరిగినది. కొత్త ప్రతిపాదిత వార్డుల విభజనకు సంబంధించి పూర్తి వివరములు ప్రభుత్వ కార్యాలయములు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, తహశీల్దారు కార్యాలయము, పురపాలక సంఘం నోటీసు బోర్డు నందు



సోమవారం ప్రదర్శించడం జరిగింది .కనిగిరి పురపాలక సంఘం నందు 28 వార్డులు డీలిమిటేషన్‌కు సంబంధించి ఏదేని అభ్యంత రాలు ఉన్న యెడల ఏడు రోజుల లోపు సలహా లు, సూచనలు, అభ్యంతరాలను మునిసిపల్ కమీషనర్ వారికి, టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలియజేయాలని మున్సిపల్ కమీషనర్ కోరారు.

## వైకాపా ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండల వైకాపా ఆధ్వర్యంలో మంగళవారం డిజిటల్ బుక్ ను కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. కార్యకర్తలు పడే కష్టాలను, బాధలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచవచ్చునని,ప్రజలకోసం పోరాడుతూ కూటమి ప్రభుత్వం నుంచి వేధింపులకు గురైన వైయస్సార్ సిపి కార్యకర్తలకు అండగా ఉండేందుకు, ఎవరికి ఏ కష్టం వచ్చినా డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవచ్చునని ఎంపీపీ మొరాబోయిన మురళీకృష్ణ, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి లు అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి, మండల వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, నియోజకర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ కామసాని వెంకటేశ్వర్లు రెడ్డి జిల్లా అర్ టి ఐ విభాగం కార్యదర్శి మందలపు శ్రీనివాసులు రెడ్డి (సీసీకేఆర్) బీసీ సెల్ అధ్యక్షుడు పాలూరి వెంకటేశ్వర్లు వెలిగండ్ల సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి మునగపాడు సర్పంచ్ సిద్దాభి నబీ మండల నాయకులు రెడ్డి వెంకటరెడ్డి, తూగుంట్ల నాగార్జున రెడ్డి మరవతు వెంకటేశ్వర్లు విద్యార్థి విభాగం అధ్యక్షులు తంగిరాల బ్రహ్మారెడ్డి సోషల్ మిడియా కన్వీనర్ కొటపాటి బ్రహ్మారెడ్డి, ఎంపిటిసి చక్కర వెలుగొండయ్య, బైరెడ్డి కొండారెడ్డి, గాయం జయరామిరెడ్డి, బోయన వెంకటేశ్వర్లు, పకీర్ రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.





## నవదిన వేడుకలలో సహ బిషప్ ఆంటోనీ దాస్

ఒంగోలు, మేజర్‌న్యూస్: సెయింట్ థరీసా చర్చ్ నవదిన వేడుకలలో భాగంగా మంగళవారం రాత్రి ముఖ్య అతిథిగా హాజరైన సహ బిషప్ డాక్టర్ ఆంథోని దాస్ దివ్యబలి పూజ సమర్పించి దేవుని యందు భయ భక్తులతో అనే అంశంపై భక్తులకు వివరించారు. దివ్యసప్రసాద ఆరాధన, బహిరంగ ఊరేగింపులు దేవుని పట్ల ప్రేమ భయభక్తులు ఈ అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్ అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజు, ఆర్సీఎం యూత్, సంఘస్తులు పాల్గొన్నారు. అలాగే అక్టోబర్ ఒకటో తారీఖున పునీత చిన్న తెరేసమ్మ వారి పండగ రోజున ఉదయం 10 గంటలకు మహా ఘనత వహించిన బిషప్ డాక్టర్ మోజస్, డి.ప్రకాశం దివ్యబలి పూజ సమర్పిస్తారని అనంతరం మూడు వేల మందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామని భక్తులు, పట్టణ ప్రజలందరూ పాల్గొని సెయింట్ థెరిసా అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.



## పట్టణంలో తిరుగుతున్న ఆవులు స్వాధీనం: మున్సిపల్ అధికారులు

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలో రోడ్లపై సంచారిస్తున్న ఆవులను మంగళవారం మున్సిపల్ అధికారులు తమ అధీనంలోకి తీసుకున్నారు. అధికంగా ఉండటం వలన రోడ్డు మీద వెళ్ళు వాహనదారులకు, పాదాచార్లకు ఆటంకము ప్రమాదాలు, పారిశుద్ధ్యానికి ఇబ్బందికరంగా ఉండటంతో ఆవులను మున్సిపల్ అధికారులు వేరొక ప్రదేశంలో ఉంచారు. ఆవులను రోడ్లమీద వదలొద్దని పలుమార్లు మైక్ అనౌన్స్మెంట్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసినప్పటికి పరిస్థితి చేయి దాటటంతో ఈ పని చేయాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ఆవుల యజమానులు పురపాలక సంఘ కార్యాలయముకు వచ్చి సానిటరీ ఇన్స్పెక్టర్‌ని కలిసి చలానా రూపంలో నగదు చెల్లించి ఆవులను తీసుకువెళ్లలని వెల్లడించారు. ఐదు రోజుల్లోపు ఆవులను తీసుకుని వెళ్లకపోతే శ్రీశైలం గోశాలకు ఆవులను తరలించడం జరుగుతుందని కమిషనర్ రఘునందన్ రెడ్డి తెలియజేశారు.